# సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు బిక్ష

**చేర్యాల, నవంబర్ 28 (సిద్దిపేట పవర్)**



చేర్యాల మండలంలోని సుమారు 120 మంది అయ్యప్ప స్వాములకు అయ్యప్ప దేవాలయ శాశ్వత సభ్యులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో బిక్ష పెట్టారు..ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు బిక్ష పెట్టడం నాకు దొరికిన అదృష్టమని తెలిపారు...అయ్యప్ప స్వాములు అందరూ సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులందరికీ ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలి అని దీవించారు..

# డాక్టర్ హేమరాజ్ సింగ్ గారిని సన్మానించిన డయాలసిస్ అపెక్స్ ప్రధాన కార్యాలయ బృందం.

**దుబ్బాక సిద్దిపేట పవర్ నవంబర్ 28 ప్రతినిధి**





సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో డయాలసిస్ సేవలలో ఉత్తమ ప్రతిభను కనబరచి తెలంగాణ రాష్ట్రము లోనే రెండవసారి ప్రథమ స్థానంలో రావడానికి కృషి చేసిన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ గారిని అపెక్స్ ప్రధాన కార్యాలయ బృందం సన్మానించడం జరిగినది ఏరియా హాస్పిటల్ దుబ్బాక మెడికల్ సూపరింటెండెంట్ డయాలసిస్ రోగులగు అన్ని రకాల సౌకర్యాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయడములో కీలక పాత్ర పోషిచడం వలన డయాలసిస్ రో గులకు నాణ్యమైన వైద్య సేవలను అందిచడం జరుగుతుంది అందుకే దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి అన్ని రంగాలలో ముందు ఉండటం జరుగుతుంది అదేవిధముగా మా దుబ్బాక డయాలసిస్ సిబ్బంది రోగుల పట్ల ప్రేమతో సేవలను అందిస్తున్నందుకు చాలా గర్వాంగా ఉందనీ డాక్టర్ హేమరాజ్ సింగ్ అన్నారు ఈకార్యక్రమంలో. డయాలసిస్ ప్రధాన కార్యాలయ. కిషోర్ కుమార్, కిషన్, జీవన్, మరియు డయాలసిస్ సిబ్బంధి శేఖర్. సురేష్. స్వామి. మనసా. వివేక్. రమేష్.తదితరులు పాల్గొన్నారు

# గాంధీకి వచ్చే పేద రోగులకు సాయమందించండి..

- **గాంధీ ఆసుపత్రి ఆర్థోపెడిక్స్ విభాగానికి పరికరాల విరాళాలు**

**సికింద్రాబాద్, నవంబర్ 28 ( సిద్దిపేట పవర్ ) :**



పేద రోగులు వచ్చే గాంధీ ఆసుపత్రిలో వారికి మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు గాను కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఇందిరా, సూపరింటెండెంట్ డా.వాణి లు పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీ ఆసుపత్రి ఆర్థోపెడిక్స్ విభాగం ఆపరేషన్ థియేటర్ రెనోవేషన్ లో భాగంగా రూ.10లక్షల విలువ చేసే సీ ఆర్మ్ వైద్య యంత్రాన్ని ఐబీడీఐ బ్యాంక్ సీఎస్ఆర్ హోప్ పథకం కింద అందచేయగా, వాటిని ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ లు ప్రారంభించారు. అలాగే అర్పన్, రోగి సహాయత ట్రస్ట్ సంస్థ లక్షలాది రూపాయలతో ఎపోక్సీ ఫ్లోరింగ్, డోర్లు, ఎయిర్ కండీషనర్లను ఏర్పాటుచేసింది. టీజీజీడీఏ గాంధీ యూనిట్, 2022-2025 ఆర్థో పీజీ వైద్య విద్యార్థులు ఆర్థోపెడిక్ ఫ్రాక్చర్ టేబుల్స్ ను విరాళంగా అందచేశారు. ఈసందర్భంగా దాతలను ప్రిన్సిపాల్ డా.ఇందిరా, సూపరింటెండెంట్ డా.వాణి లు అభినందించారు. కార్యక్రమంలో ఆర్థోపెడిక్ హెచ్ఓడీ ప్రొఫెసర్ డా.బచ్చు శ్రీనివాస్, డా.రవి,టీజీజీడీ ప్రెసిడెంట్ డా.భూపేందర్ సింగ్ రాథోడ్, డా.సునీల్,డా.రాజారామ్, హైదరాబాద్ రీజియన్ ఐడీబీఐ బ్యాంక్ జీఎం సందీప్ పట్నాయక్, బ్యాంక్ అధికారులు బోగెల్లి విఠల్ రావు,సర్ఫరాజ్ సౌదాగర్,హరికృష్ణ, అర్పన్, రోగి సహాయత ట్రస్ట్ ఎండీ ప్రమల్ ఫరేఖ్, ప్రతినిధి ఫరేశ్ కే పర్మల్, గాంధీ డాక్టర్లు, ఆర్థోపెడిక్ పీజీ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద గుండవెల్లిశ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న బహుజన బిడ్డ భీంరావ్.

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ నవంబర్ 28 ప్రతినిధి**




సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవా సమితి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ భూంపల్లి భీమ్ రావు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా అమ్మవారిని దర్శించుకోవాలని అనుకున్నాను కానీ ఈరోజు అమ్మవారి దర్శించుకునే భాగ్యం కలిగిందని, కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా భక్తులకు దర్శనమిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతూ ముందుకు వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత దేవాలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, క్యాషియర్ కొండ్ర యాదగిరి, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాళ్తే వెంకటేశం, బిట్ల పరశురాములు ( బి పి ఆర్ ), రాళ్ల బండి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బాపు నగర్ సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

- **పీసీసీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోట నీలిమ**

**సికింద్రాబాద్, నవంబర్ 28 ( సిద్దిపేట పవర్ ) :**



సనత్ నగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ శుక్రవారం బస్తీ పర్యటన నిర్వహించారు. ప్రజా సమస్యలపై పర్యటన చేసిన కోట నీలిమ సనత్ నగర్ నియోజకవర్గంలోని అమీర్ పేట్ డివిజన్ లోని బాపు నగర్ బస్తీలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, జీహెచ్ఎమ్సీ అధికారులతో కలిసి పర్యటించారు. ఆయా కాలనీలు, బస్తీలలో ప్రజా సమస్యలను కోట నీలిమ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాపు నగర్ సమస్యలను స్థానికులు కోట నీలిమ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యల ఆధారంగా జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. హౌసింగ్ బోర్డు స్థలం కబ్జా, పార్క్ స్థలం కేటాయింపు, సేవాలాల్ మందిర నిర్మాణం, వాటర్ వర్క్స్, శానిటేషన్ సమస్యలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.ఆయా కాలనీ వాసులు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పర్యటన చేపట్టినట్లు తెలిపారు. ఆయా కాలనీ వాసులతో మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో బస్తీలు, కాలనీలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడంతో ఆయన చొరవ చూపించి నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. అధికారుల సమన్వయంతో ఆయా ఏరియాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హౌజింగ్ బోర్డు స్థలం కబ్జాపై అధికారులతో మాట్లాడుతామన్నారు. అనంతరం ఖాళీ స్థలంలో బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ గుడిని నిర్మిస్తానని, పార్క్ ఏర్పాటుతో పాటు స్థానికంగా ఉన్న వైన్స్ సమస్యపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు మంజూరుతో పాటు సన్నబియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు.

# 5వ వార్డు పరిధిలో



**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ నవంబర్ 28 ప్రతినిధి**



రిటైర్డ్ హెడ్మాస్టర్, దుంపలపల్లి గౌడ సంఘం అధ్యక్షులు అధికం బాలేశం గౌడ్ తల్లి అధికం సత్యమ్మ (వయసు 108 సంవత్సరాలు) ఈ రోజు పరమపదించారు. ఈ దుఃఖ వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి సత్యమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి,మహేందర్ గౌడ్,దుబ్బ రాజా గౌడ్, పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట పోలీస్ కమిషనర్ ప్రతి శనివారం

# ఫోన్ ఇన్ కార్యక్రమం

**సిద్దిపేట సిద్దిపేట పవర్ నవంబర్ 28**



ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, సమస్యలు స్వీకరించి వాటిని పరిష్కరించే లక్ష్యంతో "పోలీస్ కమీషనర్ తో ఫోన్ఇన్" కార్యక్రమం వారంలో ఒకరోజు నిర్వహించడం జరుగుతుంది. ప్రజలు తమ పరిసరాలలో గమనించిన నేర కార్యకలాపాలు, మరియు ప్రజా సమస్యలు వంటి ముఖ్యమైన అంశాల గురించి నేరుగా కమిషనర్ తో మాట్లాడవచ్చు. ఈ కార్యక్రమం ప్రతి శనివారం ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు చరవాణి నెంబర్ 8712667407 , 8712667306, 8712667371 కు ఫోన్ చేసి వివరించవచ్చు. ప్రజలు, పోలీసుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ వేదిక ఉపయోగపడుతుంది. పౌరులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ దృష్టికి తీసుకురావాలని కోరడమైనది. అందిన ప్రతి ఫిర్యాదును గోప్యంగా ఉంచి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నేర రహిత సమాజం కోసం పౌరులందరూ సహకరించాలని కోరడమైనది.

# లింగుపల్లి సర్పంచ్ బరిలో అమరేందర్

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి నవంబర్ 28**

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల పరిధి లోని లింగుపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు ప్రజాసేవ చేయడానికి పెద్ద లింగన్న గారి అమరేందర్ స్వతంత్ర అభ్యర్థిగా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా మారుతున్న కాలానికి అనుకూలంగా యువకులు అందరూ రాజకీయంలోలోకి రావాలి అమరేందర్ అన్నారు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను నెరవేరుస్తానని లింగుపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని అమరేందర్ తెలిపారు




# స్వర్గీయ డా. మర్రి చెన్నారెడ్డి వర్ధంతి కార్యక్రమాల ఏర్పాట్లపై సమీక్ష

**హైదరాబాద్, నవంబర్28 ( సిద్దిపేట పవర్ ):**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. మర్రి చెన్నారెడ్డి 29వ వర్ధంతి కార్యక్రమాల ఏర్పాట్లపై బేగంపేట్‌లోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి, NDMA మాజీ ఉపాధ్యక్షులు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ మర్రి శశిధర్ రెడ్డి నేతృత్వం వహించారు. డిసెంబర్ 2న జరగబోయే వర్ధంతి కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వానితుల జాబితా, చెన్నారెడ్డి సమాధి ప్రాంగణంలో అలంకరణ పనులు, అలాగే వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్న వర్ధంతి కార్యక్రమాల ఏర్పాట్ల గురించి సమావేశంలో వివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో నెమలి ఆనంద్‌కుమార్, మహేష్‌కుమార్ ముదిరాజ్, నర్సింగ్ రావు, సర్వేశ్ యాదవ్, పి. నరేందర్, వి. దయానంద్‌రావు, ప్రవీణ్‌కుమార్ గౌడ్, యుసూఫ్, కుమార్, చంద్రపాల్ రెడ్డి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.







# కెసిఆర్ చారిత్రాత్మక దీక్ష కు 16 ఏళ్ళు...

- నేడు సిద్దిపేట లో ఘనంగా దీక్షా దివస్ వేడుకలు...
- సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుండి.. పొన్నాల జిల్లా పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ..
- హాజరు కానున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు , దుబ్బాక ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ లు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్ తదితరులు..

తెలంగాణ అంటే సిద్దిపేట... సిద్దిపేట అంటే కెసిఆర్, హరీష్ రావు లు అనే గొప్ప నాయకులను, ఉద్యమానికి పురుడు పోసిన గడ్డ సిద్దిపేట... ఉద్యమానికి చరిత్ర ఉన్న ఈ గడ్డ పై ఒక గొప్ప చారిత్రాత్మక దీక్ష కు పునాది అయింది.. అదే నవంబర్ 29 2009 దీక్ష దివస్... రేపటి కి 16 ఏళ్ళు...

సిద్దిపేట పవర్

తెలంగాణ చరిత్ర ను మలుపు తిప్పిన రోజు కెసిఆర్ దీక్ష... ఆ స్ఫూర్తి తో 16 ఏళ్ళు దీక్షా దివస్ జరుపుతున్నాం స్వరాష్ట్ర కలను నిర్దేశించిన రోజు గా నవంబర్ 29 దీక్షా దివస్ గా చేసుకోబోతున్నాం.. సిద్దిపేట చారిత్రాత్మక సందర్భం... నాడు ఒక యుద్ధ వాతావరణం.. ఎటు చూసిన పోలీస్ పీకేటికంగ్ లు... రంగాధంపల్లి చౌరస్తా దీక్షా స్థలి తుపాన్ వచ్చే ముందు ఎలా ఉంటుందో ఒక్కసారే అట్టుడుకింది.. కెసిఆర్ దీక్ష కు కరీంనగర్ నుండి బయలు దేరిన క్రమం లో హరీష్ రావు గారు ఇతర నాయకులు కార్యకర్తల తో కలసి అలెర్ట్ అయ్యే సమయం లో అలుగు నూర్ వద్ద కెసిఆర్ ను అరెస్ట్ చేశారు అనే వార్త వినిపించింది ఈ సమయం లో హరీష్ రావు గారు మాజీ ఎమ్మెల్యే దివంగత నేత రామలింగారెడ్డి గారు, పద్మా దేవేందర్ రెడ్డి గారు ఇతర నాయకులు దీక్ష లో కూర్చున్నారు... దీక్ష స్థలి ని పోలీస్ లు చుట్టూ ముట్టారు ఉద్యమ కారులను ఎక్కడి అరెస్ట్ లు చేసారు... హరీష్ రావు ను ఇతర నాయకులను అరెస్ట్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించారు...

**హరీష్ ఆధ్వర్యంలో రంగదాంపల్లి లో దీక్షా ఏర్పాట్లు..**

వారం పాటు అక్కడే... అహోరాత్రి లు కార్యకర్తల తో దీక్షా ఏర్పాట్లు... దిశా నిర్దేశం చేసిన హరీష్ రావు..

















